భూ బాధితులకు చెక్కులు అందజేత

బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

భద్రాచలం, మార్చి 29: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేయడానికి కావాల్సిన నిధుల కోసం సీఎం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే నిధులు విడుదల చేశారని, అందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఛాంబర్‌లో దేవస్థానం మాఢవీధుల విస్తరణ కింద స్థలాలు పోయిన కుటుంబాలకు ఏడుగురికి రూ.2,71,20,834రూపాయల చెక్కులను కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఏఎస్‌పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్‌రావు సమక్షంలో అందజేశారు. బాధిత కుటుంబాలకు జీవనోపాధికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తానని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఏవో గన్యా, ఆర్ఐ నరసింహారావు, మాఢవీధుల కుటుంబ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

నేడు భద్రాచలంలో ట్రైకార్ చైర్మన్ పర్యటన

భద్రాచలం, మార్చి 29: తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్, కో ఆపరేటీవ్, ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ట్రైకార్) చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆదివారం భద్రాచలంలో పర్యటిస్తున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుంటారని, 10 గంటలకు న్యూట్రి ఫుడ్ ప్రాసెసింగ్ తయారీ యూనిట్‌ను సందర్శించిన అనంతరం 10.30 గంటలకు అశ్వాపురం మండలం తుమ్మలచెరువులోని దాల్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శిస్తారు. 12 గంటలకు బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలోని ఎగ్ ట్రే మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ మ్యూజియంను పరిశీలించిన పీవో

ఏర్పాట్లను పరిశీలిస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, మార్చి 29: ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ వెల్ఫేర్ మ్యూజియంను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఐటీడీఏ యూనిట్ అధికారులతో కలిసి మ్యూజియంను సందర్శించి గిరిజన కల్చర్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం చేతుల మీదుగా మ్యూజియం ప్రారంభించడానికి సంకల్పించినందున మ్యూజియంలో గిరిజన కల్చర్, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి, అమర్చిన కళాఖండాలు, పెయింటింగ్, చిత్రాలు, తెగల వారీగా అమర్చాలని, ప్రతి కల్చర్ కళాఖండాల దగ్గర పెయింటింగ్ చిత్రాల దగ్గర వాటికి సంబంధించిన పేర్లు తప్పనిసరిగా రాయాలన్నారు. ప్రస్తుతం మ్యూజియంలో అన్ని పనులు 99 శాతం పూర్తయ్యాయని, గిరిజన వంటకాలు, ఇతర తినుబండారాలకు సంబంధించిన స్టాల్స్ సోమవారం వరకు పూర్తి కావాలని, స్వాగతం ద్వారం పక్కన ఖాళీ స్థలాలను శుభ్రం చేసి పర్యాటకులకు పార్కింగ్ ప్లేస్ లాగా డిజైన్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో సహాయ అధికారి డేవీడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, వేణు, క్రీడల అధికారి గోపాలరావు, టీఏ శ్రీనివాస్, రవి, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, ఇన్‌చార్జి వీరస్వామి పాల్గొన్నారు.

అందరికీ చేరువగా మార్కెట్ సేవలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందు, మార్చి 29: ఇల్లెందు మార్కెట్ సేవలను మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు చేరువగా చేరుస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లెందు మార్కెట్ పాలకమండలి సమావేశం చైర్మన్ బానోత్ రాంబాబు అధ్యక్షతన కార్యాలయంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథి కనకయ్య మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్ సేవలు మెరుగుపడ్డాయని అన్నారు. ఈ సీజన్‌లో మార్కెట్ ఫీజు వసూలు లక్ష్యాన్ని అధిగమించినట్లు చెప్పారు. వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శులు సుచిత్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

I, REDDIMALLA NAGESWAR RAO(OLD NAME) S/O. VEERAIAH, R/O. H.NO.1-34, CHEGOMMA VILLAGE, MAIN ROAD, KUSUMANCHI MANDAL, KHAMMAM DIST, HERE CHANGED MY NAME AS REDDYMALLA NAGESWARA RAO (NEW NAME) FOR ALL PURPOSES.
Kmm

PLOT FOR SALE

ఉగాది ఆఫర్: ఫ్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బిల్లులు చెల్లించండి మహాప్రభో..

అద్దె వాహనదారుల ఇక్కట్లు
చెక్కు బౌన్సులతో అవస్థలు

సింగరేణికి అద్దె ప్రాతిపదికన ఏర్పాటుచేసిన వాహనాలు

రామవరం, మార్చి 29 : సింగరేణి సంస్థ మైనింగ్ విస్తరణలో భాగంగా ప్రభావిత ప్రాంత ప్రజలు, నిర్వాసితులు, సింగరేణి మాజీ ఉద్యోగుల పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం అద్దె ప్రాతిపదిక మీద వాహనాలను సింగరేణి సంస్థ తీసుకుంటుంది. దీనికి నెలనెలా బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ బిల్లుల చెల్లింపుల్లో సింగరేణి సంస్థ జాప్యం చేస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఫైనాన్స్‌లో వాహనాలు తెచ్చుకొని నడుపుకుంటున్న వారు సకాలంలో నెల కిస్తీలు కట్టకపోవడంతో పెనాల్టీలు, చెక్స్‌బౌన్సుల పాలౌతున్నారు. కనీసం డ్రైవర్లకు సకాలంలో జీతాలు చెల్లించలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు.

బిల్లులు వెంటనే చెల్లించాలి

భూనిర్వాసితుల కేటగిరిలో అద్దె ప్రాతిపదికన వాహనాన్ని ఏర్పాటు చేశాను. బిల్లు చెల్లించకుండా సాంకేతిక సమస్యలు చూపిస్తూ నెలలు తరబడి ఆఫీసు చుట్టూ తిప్పిస్తున్నారు. ఫైనాన్స్‌పై వాహనం తీసుకోవడం వల్ల చెక్‌బౌన్సులై భవిష్యత్తులో లోన్ తీసుకోకుండా అవుతున్నది. డిజిల్, నిర్వహణ ఖర్చులు కూడా చాలాకష్టంగా ఉంది. బిల్లుల కోసం గట్టిగా అడిగితే వేధిస్తున్నారు.
– షేక్ అబ్దుల్‌మజీద్, పెనగడప

ఎప్పటికప్పుడు ఇండెంట్ పంపిస్తున్నాం..

వాహనాలకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించేందుకు ప్రయత్నిస్తున్నాం. అందులో భాగంగా ప్రతిరోజు హెడ్డాఫీసుకు బిల్లులకు సంబంధించిన ఫండ్ కోసం ఇండెంట్ పంపిస్తున్నాం. వచ్చిన ఫండ్ వచ్చినట్లు బిల్లులకు సర్దుబాటు చేస్తున్నాం.
– సుమలత, ఏజీఎం ఎఫ్‌అండ్‌ఏ, కొత్తగూడెం ఏరియా

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

యోగా శిక్షణలో ఎంఈవో మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు

కరకగూడెం, మార్చి 29: విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అని ఎంఈవో మంజూల అన్నారు. శనివారం మండలంలోని రేగళ్ల ఎంపీపీఎస్ పాఠశాలలోని 35 మంది విద్యార్థులకు విశ్రాంత ఆయుర్వేద హైదరాబాద్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్ సారంగపాణి అందజేసిన రూ. 20 వేల ట్రాక్ సూట్ దుస్తులను ఆమె విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డా. సారంగపాణి మారుమూల గిరిజన గ్రామాల్లోని విద్యార్థులకు దుస్తులు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయుష్ యోగా గురువు రాంబాబు విద్యార్థులకు యోగ శిక్షణ అందించారు. విద్యార్థులకు మూడు రోజుల పాటు యోగ శిక్షణ నేర్పించి వ్యక్తిత్వ వికాసం కోసం తరగతులు స్వచ్ఛందంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ డా. లింగంపల్లి దయానంద్, భట్టుపల్లి జడ్పీ పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోహన్‌బాబు, రేగళ్ల పాఠశాల ప్రాధానోపాధ్యాయులు వీరన్న, సుజాత, సీఆర్‌పీ జయబాబు, సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బహుళ అంతస్తుల భవనాలపై ఫిర్యాదు

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న న్యాయవాదులు

భద్రాచలం, మార్చి 29: ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ బహుళ అంతస్తుల భవనాలపై ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు, ఆదివాసీ అడ్వకేట్ అసోసియేషన్ నాయకులు శనివారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా, ఏజెన్సీ చట్టాలను అతిక్రమించి కొంతమంది వలస గిరిజనేతర వ్యక్తులు వ్యాపారాల నిమిత్తం 6,7 అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారని, కొన్ని నిర్మించి ఉన్నారని వాటిని కూల్చివేయాలని కోరారు. ఈ నెల 26న భద్రాచలంలో కూలిన భవనం ఘటనపై సంబంధిత సదరు యజమాని శ్రీపతి శ్రీనివాస్, అతనికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిశీలించిన కలెక్టర్ చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు టౌన్, మార్చి 29: మణుగూరు మండలం సాంబాయిగూడెం – పగిడేరు మార్గమధ్యలో ఉన్న పేరంటాల చెరువు అలుగుపై రూ.1.93 కోట్లతో నూతన బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పిరినకి నవీన్, శివ సైదులు, తాటి బిక్షం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

దమ్మపేట, మార్చి 29: ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు కొక్కెర్లపాటి పుల్లయ్య డిమాండ్ చేశాడు. మండలంలోని ముష్టిబండ్ల గ్రామంలో శనివారం పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు పిట్టల అర్జున్, మోరంపూటి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ, ఎండ్రాతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆగిఉన్న బొగ్గు లారీని ఢీ కొట్టిన లారీ

మణుగూరు టౌన్, మార్చి 29: ఆగి ఉన్న బొగ్గు లారీని వెనుక నుంచి వచ్చిన మరో లారీ ఢీ కొట్టిన ఘటన శనివారం మండలంలోని సాంబాయిగూడెం వద్ద ఈ ఘటన జరిగింది. స్థానికుల సమాచారం మేరకు... మణుగూరు బీటీపీఎస్‌కు వెళ్లే బొగ్గు లారీకి బ్రేక్ డౌన్ కావడంతో రోడ్డుపక్కన నిలిపివేశారు. వెనుక నుంచి వస్తున్న ఇసుక లారీ ఆగిఉన్న బొగ్గు లారిని ఢీ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ కాలు క్యాబిన్‌లో ఇరుక్కుపోయి విలవిల్లాడడంతో గమనించిన తోటి డ్రైవర్లు, స్థానికులు బయటకు తీసి 108 ద్వారా సమీపంలోని వందపడకల ఆస్పత్రికి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించారు. ఇసుక లారీ కావడంతో సదరు డ్రైవర్ పూర్తి వివరాలు తెలియరాలేదు.

విశ్రాంత ఉద్యోగులకు హెల్త్ కార్డులు

ఇల్లెందు రూరల్, మార్చి 29: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని విశ్రాంత ఉద్యోగులకు సీపీఆర్ఎంఎస్ హెల్త్ కార్డు ఇస్తున్నట్లు జీఎం కృష్ణయ్య తెలిపారు. ఈ కార్డుల జారీ ప్రక్రియపై ఆయన శనివారం తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఇల్లెందు ఏరియాలోని విశ్రాంత ఉద్యోగులు సీపీఆర్ఎంఎస్ హెల్త్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు గడువు ఉందని చెప్పారు.

పన్నుల చెల్లింపునకు ప్రత్యేక కౌంటర్లు

ఇల్లెందు, మార్చి 29: ఇల్లెందు పట్టణ ప్రజలు ఆస్తి పన్ను, నల్లా పన్ను, ట్రేడ్ లైసెన్స్ చెల్లించేందుకు ఆదివారం (ఉగాది), సోమవారం (రంజాన్) మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది, రంజాన్ పండుగ సెలవు రోజులయినప్పటికి కూడా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పన్ను బకాయిలపై వడ్డీలో 90 శాతం మినహాయింపు ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని పన్నుదారులంతా వినియోగించుకోవాలని కోరారు.

'బార్' అధ్యక్షుడికి సన్మానం

కొత్తగూడెం టౌన్, మార్చి 29: జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన లక్కినేని సత్యనారాయణను పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు, కోచ్ షమీ ఉద్దీన్ శనివారం సన్మానించారు. న్యాయవాదులు యెర్రా కామేష్, మారపాక రమేష్, శివ, అజయ్, సందీప్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీయూసీఐ నాయకులు

ఇల్లెందు రూరల్, మార్చి 29: ఏప్రిల్ 4న నారాయణపేట జిల్లాలో జరగనున్న గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మహాసభల ప్రచార పోస్టర్‌ను టీయూసీఐ నాయకులు శనివారం మండలంలోని కొమరారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు.

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా విశ్వనాథం

పాల్వంచ, మార్చి 29: తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన ముత్యాల విశ్వనాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో ఆయన ఎన్నికయ్యారు.

ఇసుక లారీ పట్టివేత

అశ్వాపురం, మార్చి 29: మండలంలోని అమ్మగారిపల్లి ఇసుక ర్యాంపు నుంచి శనివారం ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న లారీని ఎస్ఐ రఫిక్ ఆధ్వర్యంలో పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాల్వంచలో ట్రాలీ..

పాల్వంచ రూరల్, మార్చి 29: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాలీని పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేశారు. మండలంలోని రంగాపురం వద్ద రూరల్ ఏఎస్సై సుధాకర్, సిబ్బంది కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. సామగ్రి రవాణా చేసే ఓ ట్రాలీపై టార్పాలిన్ కప్పి ఉండడాన్ని పోలీసులు గమనించారు. టార్పాలిన్ తొలగించడంతో లోపల అంతా ఇసుక ఉంది. అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాలీని స్వాధీనపర్చుకుని స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ భూక్యా సతీష్, యజమాని ఆరెంపుల నరేష్‌పై కేసు నమోదు చేశారు.

గంజాయి పట్టివేత

గంజాయి వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

మణుగూరు టౌన్, మార్చి 29: మణుగూరు హనుమాన్ టెంపుల్ క్రాస్ రోడ్ వద్ద మణుగూరు ఇన్‌చార్జి ఎస్సై రాజ్‌కుమార్ పోలీస్ సిబ్బందితో శనివారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై అశ్వాపురం వైపు నుంచి మణుగూరు వైపుగా నిషేదిత గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు. వారి నుంచి 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఇద్దరు సీలేరు వద్ద ఉన్న నాగులూరు ప్రాంతం నుంచి త్రిమూర్తులు వద్ద కొనుగోలు చేసి హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో విక్రయించేందుకు భద్రాచలం, మణుగూరు, వరంగల్ మీదుగా వెళ్తుండగా పట్టుకున్నారు. గంజాయి తరలిస్తున్న సూర్యాపేటకు చెందిన భీమిశెట్టి మహేష్, షేక్ ఉమర్‌ను పట్టుకున్నామని, సుమారు లక్ష విలువైన గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణతులసీ పూజలు

తులసీ పూజలు చేస్తున్న అర్చకులు

భద్రాచలం, మార్చి 29: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామి వారి ఉత్సవ మూర్తులకు శని వారం అర్చకులు స్వర్ణతులసీ పూజలు చేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

మునగ సాగుపై దృష్టి సారించాలి

పశువుల కొట్టం పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ విద్యాచందన

జూలూరుపాడు, మార్చి 29: మునగ సాగుపై రైతులు దృష్టి సారించాలని అడిషనల్ కలెక్టర్ విద్యాచందన కోరారు. ఉపాధి హామీ పథకం కింద పూర్తి సబ్సిడీపై మండలంలోని పడమట నర్సాపురం గ్రామంలో రైతు నిర్మిస్తున్న పశువుల కొట్టం, నాడెపు కంపోస్ట్, అజొల్లా పిట్స్ పనులను శనివారం పరిశీలించారు. రైతులతో ఆటె మాట్లాడుతూ.. మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చని అన్నారు. ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, ఏపీవో రవి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల దీక్ష విరమణ

కొత్తగూడెం అర్బన్, మార్చి 29: ఇళ్ల స్థలాల కోసం కొత్తగూడెంలో జిల్లా జర్నలిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం ముగిసింది. గంగాబిషన్ బస్తీలో పది రోజులుగా కొనసాగుతున్న దీక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇప్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నానని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇవ్వాలనుకున్న 10.18 ఎకరాల భూమి చుట్టూ ఫెన్సింగ్ వేయించి బోర్డు పెట్టిస్తానని అన్నారు. ఆ తర్వాత ఆ భూమిని జర్నలిస్టులకు ఎలా పంపిణీ చేయాలనే అంశంపై కలెక్టర్‌తో, యూనియన్లకు అతీతంగా అందరితో చర్చించిన మీదట నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అనంతరం జర్నలిస్టులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సీనియర్ పాత్రికేయులు జునుమాల రమేష్, టీవీ నాగాచారి, కల్లోజి శ్రీనివాస్, డీవీ, రవీందర్, రవి, తారక్, దుర్గ పాల్గొన్నారు.

సీఎంవోకు సన్మానం

సన్మానం అందుకుంటున్న సీఎంవో డాక్టర్ సుజాత

కొత్తగూడెం సింగరేణి, మార్చి 29: సింగరేణి కార్పొరేట్‌లోని మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్(సీఎంవో) డాక్టర్ సుజాత ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆమెను డైరెక్టర్లు సత్యనారాయణరావు, వెంకటేశ్వర్లు శనివారం శాలువా కప్పి సత్కరించారు. జ్ఞాపికలను అందజేశారు. సీపీపీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జీఎంలు మనోహర్, రవికుమార్, శ్రీనివాస్, సురేష్‌బాబు, కవితానాయుడు, శ్రీనివాసరావు, ప్రసాదరావు, రాంకుమార్‌రావు, ఫిజరాల్డ్ జేసురత్నం, రాధాకృష్ణ, రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

రైతుల సమస్యలకు శాస్త్రవేత్తల పరిష్కారాలు

రైతులకు అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

చుంచుపల్లి, మార్చి 29: చుంచుపల్లి తండాలోని రైతులతో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శనివారం సమావేశం నిర్వహించారు. వరిలో కాండం తొలిచే పురుగు, కంకి నల్లి, ఎలుకలు/పందికొక్కుల నివారణ, అడవి పందుల నుంచి రక్షణ తదితరాంశాలపై రైతుల ప్రశ్నలకు కేవీకే కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ, శాస్త్రవేత్తలు శ్రీనివాస్, నవీన్ సమాధానాలిచ్చారు. మండల వ్యవసాయాధికారి రాజేశ్వరి, ఏఈవో మమత తతతపాల్గొన్నారు.

కేవీకే సందర్శించిన రైతులు

వర్మీ కంపోస్ట్ తయారీని పరిశీలిస్తున్న రైతులు

అశ్వారావుపేట, మార్చి 29: అశ్వారావుపేట కృషి విజ్ఞాన కేంద్రాన్ని మహబూబాబాద్ జిల్లా మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అక్కడి రైతులు శనివారం సందర్శించారు. వర్మీ కంపోస్ట్ తయారీని, దీని ప్రయోజనాలను వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ దీపక్ రెడ్డి, డాక్టర్ చరిత, మల్యాల శాస్త్రవేత్త డాక్టర్ క్రాంతి కుమార్ వివరించారు. వ్యవసాయ కళాశాల ప్రాంగణంలోని పామాయిల్, మామిడి, కొబ్బరి సాగులో కోకో, వక్క, సుగంధ ద్రవ్యాల సాగును రైతులు పరిశీలించారు.

మెడికల్ కార్డు పొందేందుకు గడువు పెంపు

మణుగూరు టౌన్, మార్చి 29: సింగరేణి సంస్థలో పనిచేసి వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన మణుగూరు ఏరియా మాజీ ఉద్యోగులకు, వారి భార్యలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందించే నిమిత్తం సింగరేణి యాజమాన్యం కల్పించిన సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ మెడికల్ కార్డు సౌకర్యం కోసం దరఖాస్తు చేసుకునేందుకు సింగరేణి యాజమాన్యం గడువు పొడిగించినట్లు ఏరియా జీఎం జక్కం రాంచందర్ శనివారం తెలిపారు. మెడికల్ కార్డు పొందని, రిటైర్డ్ అయిన అర్హత కలిగిన ఉద్యోగులు 60 వేల కంట్రిబ్యూషన్‌తో ఈ పథకంలో చేరవచ్చని, ఇప్పటి వరకు ఏదైనా కారణాల వల్ల దరఖాస్తు చేసుకోని అర్హత ఉన్న మాజీ ఉద్యోగులు మెడికల్ కార్డు పొందేందుకు చివరి అవకాశం ఏప్రిల్ 15వ వరకు కల్పించిందని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.